GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 27-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## ఎన్ని పార్టీలు మారతావు జనార్ధనా?..
## చెన్నూరు మాజీ ఎమ్మెల్యే పొలిటికల్ జర్నీపై
# సర్వత్రా చర్చ!



ఆరు నూరైనా ఆగని జంపింగులు..
గూడు మారుస్తున్న సీనియర్ నేత!

నాడు ఎన్టీఆర్ క్యాబినెట్‌లో
కీలక మంత్రి.. నేడు అస్థిర
రాజకీయాలకు కేరాఫ్!

2లో

టీడీపీ నుంచి తాజా 'రక్షణ సేన' దాకా..
బోడ జనార్దన్ అడుగులపై
నియోజకవర్గంలో రసవత్తర చర్చ!



2లో

## గుడి విషయంలో నిస్వార్ధంగా పారదర్శకంగా ప్రవర్తించాలి : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి




2లో

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





## ధాన్యం కొనుగోలులో లారీల కొరత హమాలీల ఇబ్బందులను త్వరితగతిన అధిగమించాలి

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రతి మండలములో గోదాములు పెంచేలా ౦ చర్యలు తీసుకోవాలి

దాన్యం కోనుగోలు ప్రక్రియపై నల్గొండ, యాదాద్రి జిల్లాల అదికారుల సమీక్షా



## గుడి విషయంలో నిస్వార్ధంగా పారదర్శకంగా ప్రవర్తించాలి : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### మునుగోడు శివాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

### గ్రామస్తులతో గుడి గురించి సమావేశం

### సోషల్ మీడియాలో గుడిపై ప్రచారం చేయొద్దు

### అందరం కలిసి గుడి అబివృద్ధి చేసుకుందాం

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** దైవ దర్శనంతోనే ప్రతి మనిషిలో సానుకూల దృక్పథం అలవాటు అవుతుందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని పురాతన శివరామ క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు.గత కొన్ని రోజుల నుండి శివాలయం గూర్చి సోషల్ మీడియా వేదికగా వస్తున్న విషయాలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన ఆలయం ఆవరణలో మంగళవారం రోజు గతంలో ఆలయ చైర్మెన్ లను,గ్రామస్తులను,యువకులతో జరిగిన విషయాల్ని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన సంఘటనలను మర్చిపోవాలని, ఎవరు కూడా సోషల్ మీడియాలో గుడి ప్రచారాలు మానుకోవాలని ,తెలిపారు.దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడి గుడి అబివృద్ధి చేసుకుందాం అన్నారు...దైవ అనుగ్రహం లేనిది ఏది జరగదని గుడి ముందు అందరూ సమానులేనని గుడి వ్యవహారంలో రాజకీయాలు చేయొద్దని స్థానికులకు తెలిపారు... సానుకూల దృక్పథంతో ఆలోచిస్తే ప్రతిదీ సానుకూలంగానే ఉంటుందని,నెగటివ్ ఆలోచన చేస్తే ప్రతిదీ ఇబ్బందిగానే ఉంటుందని హితవు పలికారు. గుడిలో దాని పరిసరాలలో ప్రత్యేకమైన ఆధ్యాత్మిక భావన విరాజిల్లుతు ఉంటుందని ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత స్వార్థం వల్ల గుడి వాతావరణాన్ని కలుషితం చేయొద్దన్నారు.గుడి విషయంలో ప్రతి ఒక్కరు నిస్వార్ధంగా పారదర్శకంగా భక్తి భావంతో మెలగాలి అని సూచించారు..మాజీ డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,మాజీ ఆలయ చైర్మన్లు పాల్వాయి యాదగిరి రెడ్డి,చెన్నారెడ్డి,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి,మాజీ సర్పంచులు,పందుల నరసింహ, మిరియాల వెంకటేశ్వర్లు,,యడవల్లి సురేష్ కుమార్,జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,,మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,ఉప్పునూతల సత్యనారాయణ,ఆరేళ్ల సైదులు,కాంగ్రెస్ నాయకులు ముచ్చపోతుల నరసింహ,జిట్టగోని యాదయ్య,పందుల భాస్కర్, ఎండి అన్వర్,,పందుల రాజేష్, జాల మణి,యాసరాని దినేష్,యాదయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఎన్ని పార్టీలు మారతావు జనార్ధనా?.. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే పొలిటికల్ జర్నీపై సర్వత్రా చర్చ!

**మంచిర్యాల, మే 26 (క్రైమ్ మిర్రర్)**
రాజకీయాల్లో శాశ్వత శత్రువులు,శాశ్వత మిత్రులు ఉండరనే సామెతను చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి బోడ జనార్దన్ అక్షరాలా నిజం చేస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో ఒకప్పుడు చక్రం తిప్పిన ఈ సీనియర్ నేత, మారుతున్న కాలానికి.. మారుతున్న రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా గూడు మారుస్తూ ఉండటం ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. “ఎన్ని పార్టీలు మారతావు జనార్ధనా?..” అంటూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు, రాజకీయ విశ్లేషకులు ముక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చింది.

### సైకిల్ గుర్తుపై గెలిచి.. మంత్రిగా ఎదిగి..

బోడ జనార్దన్ రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీ తో ఘనంగా ప్రారంభమైంది. చెన్నూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా వరుసగా నాలుగు సార్లు (1985, 1989, 1994, 1999) శాసనసభకు ఎన్నికై రికార్డు సృష్టించారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు క్యాబినెట్‌లో కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.ఎన్టీఆర్ మరణానంతరం 1999లో నందమూరి హరికృష్ణ స్థాపించిన ‘అన్న తెలుగుదేశం’... ఆ తర్వాత మళ్లీ మాతృసంస్థ తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు.అయితే చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మంత్రిగా స్థానం దక్కకపోయినప్పటికీ, ఎమ్మెల్యేగానే కొనసాగారు.ఆ సమయంలో సింగరేణి బొగ్గు గనుల కార్మిక ప్రాంతంలో ఆయనకు తిరుగులేని పట్టు ఉండేది.అనంతరం 2011లో నాగం జనార్దన్ రెడ్డి స్థాపించిన ‘తెలంగాణ నగర సమితి’ పార్టీలో చేరి తెలంగాణ ఉద్యమ సెగను రాజేసే ప్రయత్నం చేశారు.

### మారుతున్న సమీకరణాలు.. వరుస వలసలు:

రాష్ట్ర విభజన అనంతరం చెన్నూరులో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఆయన టీడీపీకి పూర్తిగా గుడ్ బై చెప్పారు. అక్కడి నుండి ఆయన పొలిటికల్ రూట్ సరికొత్త మలుపులు తిరిగింది.వైసీపీలోకి ఎంట్రీ: టీడీపీని వీడిన తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.
కాషాయ తీర్థం: వైసీపీలో ఎక్కువ కాలం ఇమడలేక,కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ లో చేరి కాషాయ జెండా, కప్పుకున్నారు.
హస్తం గూటికి: బీజేపీలోనూ స్థానిక పరిస్థితులు కలిసి రాకపోవడంతో, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

### ‘గులాబీ’ కండువా తీసేసి.. ‘రక్షణ సేన’ వైపు!

ఇలా టీడీపీ, అన్న టీడీపీ,తెలంగాణ నగర సమితి,వైసీపీ,బీజేపీ, కాంగ్రెస్ అంటూ దాదాపు అన్ని ప్రధాన పార్టీల జెండాలనూ మోసిన బోడ జనార్దన్ ప్రస్థానం ఇక్కడితో ఆగలేదు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని వీడి, గులాబీ అధినేత కేసీఆర్ సమక్షంలో భారత రాష్ట్ర సమితి లో చేరారు. అయితే, బీఆర్ఎస్‌లోనూ ఎక్కువ కాలం కొనసాగని ఆయన, ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.

## ధాన్యం కొనుగోలులో లారీల కొరత హమాలీల ఇబ్బందులను త్వరితగతిన అధిగమించాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏసంగి పంట దాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఎలా కొనసాగుతోంది, ప్రస్తుతం ఏఏ మండలాలలో ఎంత దాన్యం కొనుగోలు చేశాం, కల్లాలలో ఎంత దాన్యం ఉంది, దిగుబడికి తగిన నిలువ సామర్థ్యం ఆయా మండలాలలో ఉందా లేదా..? నిలువ సామర్థ్యం లేని మండలాలకకు చెందిన దాన్యం ఎటు తరలిస్తున్నారు, హమాలీల కొరత, లారీల కొరత ఎంత మేరకు ఉంది కొనుగోల్లు వేగవంతం చేయడానికి క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కార మార్గాలు శాశ్వత పరిష్కారాల మార్గాలు ఏమున్నాయనే ఇత్యాది అంశాలకు సంబందించి మంగళవారం మునుగోడులోని అదికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నల్గొండ, యాదాద్రి జిల్లాల అదికారులతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.నల్గొండ జిల్లా పరిదిలోని మునుగోడు, చండూరు, ఘట్టుప్పల్ , నాంపల్లి, మర్రిగూడ మండలాలలో గత సంవత్సరంలో మొత్తం 2,85,560 క్వింటాళ్ల సేకరణ జరగగా ..ఈ సంవత్సరం 4,20,430 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది...ఇప్పటికే 3,52,300 క్వింటాళ్ల దాన్యం కొనుగోళ్లు జరగగా ఇంకా కల్లాలలో 68130 క్వింటాళ్ల దాన్యం ఉన్నది...యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్, నారాయణ్ పూర్ మండలాలలో గత సంవత్సరం కంటే ఈసారి రెండింతలు ఎక్కువ దిగుబడి వచ్చింది... ఇప్పటివరకు 2,36,215 క్వింటాళ్లు సేకరించగా ఇంకా సేకరించాల్సి ఉంది. అనుకున్న దానికంటే ఎక్కువ రెట్లు దాన్యం దిగుబడి పెరగడానికి తోడు హమాలీలు, లారీల కొరతతో పాటు ఈ ప్రాంతంలోని కొన్ని మిల్లులు బ్లాక్ లిస్టులో ఉండడం, నిలువ సామర్థ్యం ఉన్న గోదాములు లేకపోవడంతో కొనుగోళ్లలో జాప్యం జరుతుందని అదికారులు గౌరవ ఎమ్మెల్యే ద్రుష్టికి తీసుకొచ్చారు.రైతుల ఇబ్బందులు చూసి హమాలీలకు తక్షణ సహాయంగా 10,20,000 రూపాయలు చెల్లిస్తా అన్నారు.హమాలీలలకు ప్రభుత్వం చెల్లించే కూలీకి అదనంగా ఇంకొంత తాను చెల్లిస్తానని అదికారులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.హమాలీలకు చెల్లించే 10,20,000 రూపాయలు తాను సొంతంగా చెల్లిస్తానని అదికారులకు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి మండలంలో గోదాములను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మునుగోడులో 2 లక్షలు, నాంపల్లి లో 1 లక్ష, నారాయణ్ పూర్ లో 2 లక్షలు, చౌటుప్పల్ లో 4 లక్షల క్వింటాళ్ల చొప్పున 9 లక్షల క్వింటాళ్ల దాన్యం నిలువ చేసే గోదాముల నిర్మాణాలకు అంచనాలు రూపొందించాలని అదికారులకు ఆదేశించారు. అదేవిదంగా ఇక్కడ పండిన దాన్యాన్ని ఇక్కడి గోదాముల్లోనే నిలువచేసుకునే విదంగా చూడాలన్నారు..భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు కులుగకుండా మండలం యూనిట్ గా తీసుకుని పంటలు దిగుబడిని అంచనా వేసి ముందస్తుగా చర్యలు తీసుకునే విదంగా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు..
ఈ సమీక్షా సమావేశంలో నల్గొండ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, శ్రీనివాస్, డీఆర్డీఓ నల్గొండ శేఖర్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, చౌటుప్పల్ ఆర్టీఓ శేఖర్ రెడ్డి, యాదాద్రి డీసీఓ, నల్గొండ ఇన్ చార్జి డీసీఓ, సివిల్ సప్లై అదికారులు , అన్ని మండలాల ఎమ్మార్వోలు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అదికారులు, ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** తెలంగాణ ప్రభుత్వము చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమము లో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళా సంఘాల వారికి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని వార్డుల కౌంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి ఆర్డీవో, మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కౌన్సిల్ మెంబర్లు, మునిసిపల్ మేనేజర్, వార్డు ఆఫీసర్స్, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి



**-ప్రైవేట్ పాఠశాలలలో స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టాలి..**

**-జిల్లా విద్యాధికారి కనుసైగల్లో పర్మిషన్ లేని పాఠశాలలు....**

**-ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్,తిగుళ్ళ శ్రీనివాస్**

చౌటుప్పల్,మే 26, క్రైమ్ మిర్రర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ మేరకు ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరుతూ ఇన్చార్జ్ ఎంఈఓకి మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్,తిగుళ్ళ శ్రీనివాస్ లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఇంటర్నేషనల్, సీబీఎస్సీ,ఐసీఎస్సీ రకాల పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేయడం వల్ల మధ్యతరగతి, పేద కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు . ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, ప్రతి విద్యాసంస్థ ఫీజు వివరాలను పారదర్శకంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టాలని కోరారు. జిల్లా విద్యాధికారి కనుసైగల్లో నడుస్తున్న పర్మిషన్ లేని పాఠశాలలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అండగా నిలిచేందుకు వివరిస్తున్న తీరు సరికాదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్సం సృజన,మణికంఠ ,శీను, తదితరులు పాల్గొన్నారు.

# పులిగిల్ల గ్రామంలో ఎంఐ ట్యాంకు పనులను పరిశీలించిన ఎంపీడీవో



క్రైమ్ మిర్రర్ వలిగొండ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామాన్ని సందర్శించి ఎంఐ ట్యాంక్ పనులను ఎంపీడీవో జలంధర్ రెడ్డి పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 85 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొని ఎంఐ ట్యాంక్ అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగింది.పనుల ద్వారా వెలువడిన మట్టిని రైతులకు పంపిణీ చేయడం జరుగుతుండగా, రైతులు కూడా ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పనుల్లో ఎక్కువ సంఖ్యలో కూలీలు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. కూలీలకు,అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడ్డాయి. పనిస్థలంలో టెంట్, పరిశుభ్రమైన తాగునీరు,ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగింది. కూలీలను అడిగి తెలుసుకోగా, గ్రామపంచాయతీ ద్వారా తగిన సౌకర్యాలు కల్పిస్తున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగులు కూడా పాల్గొనగా వారిని ఏం.పి.డి.ఓ. ప్రత్యేకంగా సన్మానించి ప్రోత్సహించడం జరిగింది.వికలాంగులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా కూలీలకు వాటర్ బాటిల్స్ బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడంజరిగింది.కూలీలు సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కూడా ఉపాధి హామీ పనులకు క్రమం తప్పకుండా అధిక సంఖ్యలో హాజరవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి గ్రామపంచాయతీ సెక్రటరీ సైదులు,టీఏ, ఎఫ్ఏ, రైతులు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి**



యాదాద్రి జిల్లా,మే 26, క్రైమ్ మిర్రర్ :బాలికల భవిష్యత్తు కోసం సమాజంలో అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. మంగళవారం మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.బాల్య వివాహాల అవగాహన కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార రథాన్ని రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో బాలికల హక్కులను పరిరక్షించడం, బాల్య వివాహాలను అరికట్టడం, బాలికల విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రచార రథం ద్వారా గ్రామాలలో, సంస్కృతిక కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడంలో భాగస్వాములు కావాలని, అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి సమాచారం ఇవ్వాలని, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జిల్లా సంక్షేమ సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, జిల్లా వైద్యాధికారి మనోహర్ జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, సిడిపిఓ శైలజ, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, సాంస్కృతిక కళా సారథి బృందం సభ్యులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం





క్రైమ్ మిర్రర్ వలిగొండ:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలందర్ రెడ్డి మండల తహశీల్దార్ దశరథ నాయక్,ముఖ్య అతిథిగా వలిగొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి, ఏపీఎం అన్ని మతాలకు సంబంధించిన మత గురువులు, తదితరులు హాజరయ్యారు.సమావేశంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు,బాలికల విద్యా ప్రాధాన్యత, చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని ఎమ్. పి.డి.ఓ.తెలిపారు.అందరూ కలిసి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు తమ వంతు కృషి చేస్తామని సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు.వలిగొండ పట్టణంలోని అన్ని మతాల గురువులకు శాలువతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ సర్వేపై బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం

**బీఎల్ఓ-2 గా కార్యకర్తలు పనిచేయాలని సూచన**



క్రైమ్ మిర్రర్ , హుజూర్ నగర్ (నేరేడుచర్ల) నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నరసయ్య గూడెంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో "సర్ సర్వే" పై కార్యకర్తలకు దిశానిర్దేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో బీఎల్ఓ-2 గా ఒక పార్టీ కార్యకర్తను నియమిస్తున్నట్లు తెలిపారు.బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)తో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు, మార్పులు, చేర్పులు, తొలగింపులపై సర్వే నిర్వహించడంలో బీఎల్ఓ-2లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఓటరు జాబితా ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అలాగే ఇటీవల జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కదారి ఎల్లయ్య, ఉరిమూళ్ళ రామ్మూర్తి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా ట్రెజరర్ తాళ్ల నరేందర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, గంధం శావయ్య, కార్యదర్శి కాంపల్లి నారాయణరెడ్డి, తాటికొండ పరమేశ్వర్ రెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి , కొప్పు లక్ష్మీనారాయణ, వెన్నం సురేష్, దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు , బుస్సా విమల, చేపూరి కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని తనిఖీ చేసిన డీఎంహెచ్వో



కేశంపేట (క్రైమ్ మిర్రర్) :మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణ పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా రోగులకు చికిత్స అందించే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ తనిఖీల్లో డాక్టర్ నికిత, డాక్టర్ మొహమ్మద్ ముర్తుజా,సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా మహిళా వారోత్సవాలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తిద నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో మంగళవారం మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బాలమిత్ర ఆధ్వర్యంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు దాచేపల్లి పద్మ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు జరిపించరాదని, మహిళల సామాజిక ఆర్థిక రాజకీయ విజయాలను గుర్తించడం లింగ సమానత్వం కోసం అందరిలో అవగాహన పెంచడం కోసం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధా, ఎ.పి.మల్లయ్య ,వెంకటేశ్వర్లు , విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కొట్రలో ఉచిత కరాటే శిక్షణ ఇస్తున్న మాస్టర్ కుమార్



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా తన స్వగ్రామంలో పిల్లలకు ఉచిత కరాటే శిక్షణ ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు కరాటే మాస్టర్ నీరటి కుమార్. ఈ సందర్భంగా . ఆయనకు గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.. ప్రతి ఏడాది మాదిరి గానే ఈ ఏడాది కూడా వెల్దండ మండలం కొట్ర గ్రామంలో కరాటే మాస్టర్ నీరటి కుమార్ ఉచిత కరాటే శిక్షణను ప్రారంభించారు.. ఈ సందర్భంగా దాదాపు 40 మంది విద్యార్థులు నీరటీ కుమార్ పర్యవేక్షణలో యుద్ధ విద్యను నేర్చుకుంటున్నారు.. ఇప్పటివరకు దాదాపు 200 మందికి పైగా తాను నేర్చుకున్న యుద్ధ విద్యను పంచిపెట్టినట్లు మాస్టర్ కుమార్ తెలిపారు.. ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

### -కల్వకుర్తి అసంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ బాబా



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కల్వకుర్తి అసంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల్ కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచబోమని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ, ఎన్నికలు పూర్తయ్యాక మాట మార్చి ధరలు పెంచడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన ఆరోపించారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ఇప్పుడు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మొహ్మద్ ఇమ్రాన్ బాబా హెచ్చరించారు.


# చెరువుల ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదు

**చెరువులు ఆక్రమణలకు గురికాకుండా చూడాలి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**

**26 గండిపేట్ 01**



గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )హైదరాబాద్‌లోని బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో గగన్‌పహాడ్, రాజేంద్రనగర్ పరిధిలో చెరువుల కబ్జాలు, అక్రమ నిర్మాణాలు మరియు స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి అధికారిక ఫిర్యాదు చేశారు. పలు ప్రాంతంలోని చెరువులు క్రమంగా ఆక్రమణలకు గురవుతూ తమ అసలు విస్తీర్ణాన్ని కోల్పోతున్నాయని, దీనివల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లడంతో పాటు వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. చెరువులను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను తొలగించాలని హైడ్రా అధికారులను కోరారు.ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు సంబంధిత అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, భూ రికార్డులు, చెరువుల పరిమితులు మరియు ఆక్రమణలపై సమగ్ర పరిశీలన అనంతరం వచ్చే 15 రోజులలో వివరణతో పాటు తీసుకునే చర్యల వివరాలను అందజేస్తామని తెలిపారు. ఫిర్యాదులో ప్రస్తావించిన చెరువులు మామిడికుంట, చెరువు -- లేక్ ఐడి 2931, అప్ప చెరువు -- లేక్ ఐడి 2900, బ్రాహ్మణ


Complaint Regarding Illegal Encroachments and Damage to Government Lakes

To
Sri AV Ranganath Sir
Commissioner, HYDRAA
Hyderabad

Subject: Urgent Complaint Regarding Illegal Encroachments, Damage to Government Lakes, Flood Danger, and Request for Immediate Protection Measures at Gaganpahad

Respected Sir,

I respectfully submit this complaint seeking urgent intervention and protection of important government lakes situated in Gaganpahad area, which are presently facing illegal encroachments, land grabbing activities, destruction of tank bunds, obstruction of natural water channels, and serious environmental damage.

The affected lakes are:

1. Mamidikunta Lake – Lake ID: 2931
2. APPA Cheruvu – Lake ID: 2900
3. Brahman Cheruvu – Lake ID: 2930
4. Pedda Cheruvu – Lake ID: 2921

These lakes are valuable public water bodies and important sources for groundwater recharge, rainwater storage, flood control, and environmental protection for surrounding villages and colonies.

చెరువు -- లేక్ ఐడి 2930, పెద్ద చెరువు -- లేక్ ఐడి 2921, చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు మరియు పర్యావరణ సమతుల్యత కాపాడటంలో ప్రభుత్వం, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ని కలిసిన వెలుగుమట్ల బాధితులు

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఖమ్మం భూదాన భూమిలో నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడవేసిన సంగతి ఈ ప్రపంచానికి తెలిసినదే ఆ విషాదకరమైన ఘటన చూసి డాక్టర్ విశారదన్ మహరాజ్ మరియు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నా అమర నిరాహరదీక్షల అనంతరం 311 మందికి అదే వెలుగుమట్లలో ఇళ్ల పట్టాలు ఇవ్వటం జరిగినది. ఇంకా 500 మందికి ఇల్లు ఇవ్వకుండా రకరకాల కారణాల చేత వారిని మోసం చేసింది. విశారదన్ మహరాజ్ మరియు కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ ని కలిసి వెలుగుమట్ల అంశాన్ని వివరంగా తెలియపరచడం జరిగింది.గవర్నర్ కూడా అదే స్థాయిలో న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగినది. ఇదివరకే జస్టిస్ చంద్రకుమార్ మరియు బాధితులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ బాధను వేల్లపుచ్చుకున్నారు . శ్రీనివాస్ రెడ్డి



తక్షణమే అందరికీ అదే స్థలంలో ఇల్లు నిర్మిస్తా అని మాటిచ్చారు కానీ ఇంతవరకు ఏమి చేయలేదు. ఈ సందర్భంగా విశారదన్ మారాజు మాట్లాడుతూ గవర్నర్ మీద మాకు పూర్తిగా నమ్మకం ఉందని బాధితులకు న్యాయం చేస్తారని అన్నారు ప్రభుత్వం ఇంకా మొండి వైఖరిగా వెళితే అత్యంత భయంకరమైన ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తోట ముదిరాజ్ రాఘవేంద్ర రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు భూదాన బాధితుల కమిటీ కన్వీనర్ కె వి కృష్ణారావు వట్టే ఉదయ్ కిరణ్ మట్ట నవ్య సోమ ఉమారాణి షేక్ హమీద్ పాషా శివరాత్రి కృష్ణ తదితరులు గవర్నర్ ని కలవడం జరిగినది.

# చేవేళ్ల డిక్లరేషన్ అమలు చేయకుంటే 'నంగారాభేరి' తప్పదు

**కాంగ్రెస్ సర్కార్‌కు జర్పుల దశరథ్ నాయక్ తీవ్ర హెచ్చరిక**

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్) కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాడుకుంటుందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ తీవ్రస్థాయిలో ఖండించారు లంబాడీల హక్కుల సాధనకై హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వేదికగా నిర్వహించి తలపెట్టిన "గిరిజన మహా ధర్నా"కు కల్వకుర్తి నియోజకవర్గం నుండి గిరిజన నాయకులు భారీ ఎత్తున వెళ్లారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో బయలుదేరిన లంబాడీలు, అంతకుముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా వైపు కదంతొక్కారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన 30 నెలలు గడుస్తున్నా.. ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన "చెవె ళ్ల డిక్లరేషన్" హామీలను అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. లంబాడి వర్గానికి రాష్ట్ర క్యాబినెట్‌లో తక్షణమే తగిన చోటు కల్పించాలని, అలాగే గిరిజన తండాలను పూర్తిస్థాయి రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నా తో నైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో తండ తండాలు ఏకం చేసి, ప్రతి



జిల్లా కేంద్రంలో "నంగారాభేరి" మోగిస్తామని మా హక్కులను సాధనకై పాలకులను హెచ్చరించారు. కార్యక్రమంలో రామ్ నుంతుల సర్పంచ్ శ్రీను నాయక్ రామ్ చందర్ నాయక్ శ్రీను నాయక్ ప్రియా రమేష్ మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్ మాజీ సర్పంచ్ పూజా దేవా నాయక్ మాజీ ఎంపిటిసి సాయిలు నాయకులు శ్రీను నాయక్ చందు నాయక్ జైపాల్ నాయక్ కోటియా నాయక్ ప్రవీణ్ నాయక్ సోమ్లా కిషన్ నాయక్ నాయక్ దేవా నాయక్ సరియానాయక్ గోపాల్ నాయక్ శీను నాయక్ పత్తి నాయక్ భాస్కర్ నాయక్ శీను నాయక్ జగన్ నాయక్ రమేష్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**- అంగన్వాడి టీచర్ అలివేల**

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అవగాహన లేక కొంతమంది ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా బాల్యవివాహాలు చేయడానికి సిద్ధపడుతున్నారని అలాంటి వారిని ప్రభుత్వం కఠినంగా రక్షిస్తుందని సుభాష్ నగర్ అంగన్వాడి టీచర్ అలివేల హెచ్చరించారు. మంగళవారం అంగన్వాడి కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మిషన్ వాత్సల్య పథకం ద్వారా బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిరోధక చట్టం 2026 ప్రకారంగా బాల్యవివాహాలు అక్రమ దత్తత శారీరక హింస బాలుల అక్రమ రవాణా వీధి బాలల బలమైన వారు ఎలాంటి ఇబ్బందులు గురూ కాకుండా ప్రభుత్వాలు అనేక రకాలుగా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు ఏదైనా సమస్య ఉంటే 1098 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు కార్యక్రమంలో డిసిపియు మధుబాబు మల్లేష్ సిడిపిఓ భాగ్యమ్మ అంగన్వాడీ టీచర్లు సృజన అలివేలు శారద పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్‌కు ప్రత్యేక ఏర్పాట్లు

**ఈద్గా పరిసరాల్లో పనులు పరిశీలించిన చైర్‌పర్సన్ సంధ్యారాణి**



**రామకృష్ణాపూర్ మే 26 (క్రైమ్ మిర్రర్)** బక్రీద్ పండుగ నేపథ్యంలో క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. 1వార్డు తారకరామ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ ఈద్గా పరిసరాల్లో జరుగుతున్న పారిశుధ్య, అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి-రాజా రమేష్ మంగళవారం పరిశీలించారు.పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలకు భారీగా ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశం ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్త తొలగింపు, తాగునీటి సదుపాయం, వీధిదీపాల నిర్వహణ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. దర్గా, ఈద్గా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో మున్సిపాలిటీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పండుగ ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు

# కౌన్సిలర్ ను కలిసిన కోఆప్షన్ మెంబర్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో నూతన కో ఆప్షన్ మెంబర్ గా ఎన్నికైన ఎస్కే షహాజాదీ ఇబ్రహీం 9వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల పరమేశ్ ను మర్యాద పూర్వకంగా కలిసి తన ఎన్నికకు సహకరించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కో ఆప్షన్ మెంబర్ ని కౌన్సిలర్ పరమేష్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లెల్ల గ్రామంలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన ఎస్టిఎస్సి**

**అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మెంబర్ రాములు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తిద** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో గ్రామస్తులు చాలా ఇబ్బంది పడ్డారు. గ్రామంలో చిన్న పాటి గాలి వర్షం వచ్చిన విద్యుత్ సరఫరా నిలిచిపోయేదని గ్రామస్తులు తెలిపారు. జిల్లెల్లకు చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు కలిపి ఒక్క లైను తోనే విద్యుత్ సరఫరా ఉండేది. అన్ని గ్రామాలకు కలిపి ఒకటే లైను ఉండడంతో గ్రామంలో లో ఓల్టేజ్ సమస్యలు ఉండేది. విద్యుత్ సమస్యలకు మాజీ సర్పంచ్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లెల్ల గ్రామానికి విద్యుత్ సమస్యలను లేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయించారు. జిల్లెల్ల రాములు సహకారంతో గ్రామంలో 24 గంటల కరెంటు సరఫరాకు మోక్షం లభించింది. నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ టాస్క్ ఫర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, గ్రామ సర్పంచి కొమ్మగోని రాజేశ్వరి రవి గౌడ్ ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎముక రవి, పంచాయతీ సెక్రెటరీ తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ వీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు నాగమణి, మహేందర్, మౌనిక, మల్లయ్య, చేన్నమ్మ, జంగయ్య, గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ కో ఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాపమల్లయ్య కురుమ సంఘ అధ్యక్షులు చిక్కొండ బీరయ్య ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్మ గోని జంగయ్య, బాల్ జంగయ్య, బాలరాజ్, శ్రీశైలం, బాల్ రాజ్, ప్రభాకర్, బోయ యాదయ్య, చిక్కొండ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపే వివోఏ ల జీవితాలు చీకట్లోనేనా..

**వివోఏ ల దీక్షకు ఫోన్లో సంఘీభావం తెలిపిన**
**పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**
**బిఆర్ఎస్ మండల నాయకులు బిల్లగిరి ధనుంజయ్**
**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు**
**కమ్మ కోమటి నాగేశ్వరరావు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:**ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో ఫైనాన్స్ వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా పేద ప్రజలకు సరైన సమయంలో బ్యాంకు రుణాలు ఇప్పిస్తూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వివోఏల జీవితాలు మాత్రం చీకట్లో మగ్గుతున్నాయని వివోఏ లకు కనీస వేతనం 20000 రూపాయలు పెంచాలని బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ధనుంజయ్ డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మే 18వ తేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేస్తున్న సమ్మెలో భాగంగా రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఒప్పంద కార్మికులుగా పనిచేస్తున్న వివోఏలు అత్యంత దుర్భర జీవితం గడుపుతున్నారని ప్రభుత్వం అమలు చేసే ఏ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాల అన్న వివోఏల పాత్ర ముఖ్యంగా ఉందని ప్రభుత్వ ప్రతి పనిలో వివోఏలను భాగస్వాములు చేస్తూ వారికి కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకరీ చేయించుకుంటుందని ఆయన విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వివో ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 20000 రూపాయలు పెంచి నేరుగా వారి వ్యక్తిగత కాదాల్లో వేతనం జమ చేయాలని 57 ఏళ్లు దాటిన వివోఏ లకు పెన్షన్లు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం ఇవ్వాలని వివోఏ లకు వారి కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వివోఏ ల సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఫోన్లో వివోఏలకు సంఘీభావం తెలిపారు వెంటనే వారి సమస్యలను పరిష్కరించి వేతనాలను పెంచాలని ఆయన కోరారు. స్థానిక మంత్రులు వెంటనే స్పందించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బిల్లగిరి ధనుంజయ్ రెడ్డి మల్ల నరేందర్ పగిడిపల్లి బాబు బిల్లగిరి వెంకటేశ్వర్లు తొర్రికొండ వెంకటనారాయణ గంటా కృష్ణ గుగ్గిళ్ళ అశోక్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం గుగ్గిళ్ళ అశోక్ వివోఏల జేఏసీ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల గుగ్గిళ్ళ ఉమా మండాది కళమ్మ పోలూరి విజయలక్ష్మి బొడ్డు కుసుమ మాధురి మేకల కృష్ణవేణి ధనలక్ష్మి మెట్టు స్వరూప రాణి గుంతెటి విజయ కుమారి కవిత కుమారి రమణ పద్మ సామినేని కరుణ సుజాత మంజుల జయ గోపోజి ఉపేంద్ర విజయలక్ష్మ సిహెచ్ జ్యోతి షేక్ జానీ బేగం సువర్ణ ఉష ఇందిరా రాంబాయి సుజాత మంజుల శ్రావణి స్రవంతి ధనలక్ష్మి జయ తదితరులు పాల్గొన్నారు

# మాణిక్యమానగర్ కాలనీలో టీబీ ఎక్స్-రే క్యాంప్ కు విశేష స్పందన -- 150 మంది హాజరు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** మాణిక్యమానగర్ కాలనీలో టీబీఎంబీఏ క్యాంప్ ఆధ్వర్యంలో టీబీ నిర్ధారణ కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలతో పాటు పెద్దలకు కూడా గల్ల పరీక్షలు (కఫ పరీక్షలు) మరియు ఎక్స్-రే పరీక్షలు నిర్వహించారు. మొత్తం 150 మంది పేషెంట్లు ఈ శిబిరంలో పాల్గొన్నారు. అందులో 20 మందికి కఫ పరీక్షలు, 22 మందికి ఎక్స్-రే పరీక్షలు నిర్వహించారు . టీబీపై అవగాహన పెంపొందించడం మరియు ప్రాథమిక దశలోనే రోగ నిర్ధారణ చేయడం లక్ష్యంగా ఈ ఆరోగ్య శిబిరం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్, డాక్టర్ చేతన్, రహీం, ఎస్టీఎల్ఎస్ నరేష్ కుమార్, ఎస్టీఎస్ మధుబాబు, హెచ్‌వీ కిరణ్, టీబీ అలర్ట్ ఇండియా శ్రీనివాస్ రెడ్డి, జైహిందర్, ఎక్స్-రే టెక్నీషియన్ అండాలు, సిస్టర్స్ అనురాధ, మీనా అలాగే ఆశా వర్కర్లు పాల్గొన్నారు



## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుండి బర్తారాఫ్ చేయాలి

**-బీఆర్ఎస్ బీసీ విభాగం మండల అధ్యక్షుడు నరసింహ**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ బీసీ విభాగం వెల్దండ మండల అధ్యక్షుడు పురుగుల నర్సింహ ముదిరాజ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర మంత్రివర్గంలో కొనసాగే అర్హతను మంత్రి కోల్పోయారని, వెంటనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించి మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి తన వద్ద ఉన్న కొన్ని పత్రాలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందించగా ఆ పత్రాలను ఆయన ముఖంపై విసిరివేశారని, సహచర మంత్రిని గౌరవించకుండా, బీసీ వర్గానికి చెందిన నాయకుడిని అవమానించే విధంగా ప్రవర్తించడం అత్యంత బాధాకరమైన విషయమని మండిపడ్డారు. బీసీ సమాజం గౌరవాన్ని దెబ్బతీసేలా జరిగిన ఈ ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో బీసీ నాయకులను తక్కువ చేసి చూపించే ధోరణిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. అధికార అహంకారంతో వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. బీసీ సమాజానికి అవమానం జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రమేష్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపుగల్లు గ్రామం కాలనీలో అగ్ని ప్రమాదం...



**కోదాడ మే 26 క్రైమ్ మిర్రర్** కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో కొంతమంది వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో ఆ మంటలు రైతు వేదిక సమీపంలో నీ కాలనీలో నీ గుడిసెలకు అంటుకుని కొన్ని ఇండ్లు , ప్రకృతి వనం కొంతమేర కాలిపోయినాయి .. ఫైర్ ఇంజన్ ఫైర్ సిబ్బంది లేకపోవడంతో కాలనీవాసులు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మహిళా నాయకురాలు వేలది పద్మావతి కాలనీ వాసులకు సహాయ సహకారాలు అందించి మాట్లాడారు. 10 ఇండ్లు దగ్దం అయినాయి అని తెలిపారు. ప్రభుత్వం కాలనౌ వాసులకు పక్కాభవనాలు కట్టించి ఇవ్వాలని ఆమె కోరారు. కాలనీవాసులు మంటలను గమనించకపోయి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని ఆమె తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాలనీవాసులకు మౌలిక సదుపాయాలు కల్పించి పక్క ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జనగణన చేస్తున్న ప్రభుత్వ టీచర్ పై దాడి చేసి, బూతులు తిట్టిన ఇంటి యజమాని

**ఇంటి యజమానిపై కేసు నమోదు చేసిన వనస్థలిపురం పోలీసులు**

**ఎల్బీనగర్ మే 26 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి** నిన్న మంగళవారం రోజు మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కోరే మల్లయ్య తండ్రి కట్టయ్య, వయస్సు:42 సంవత్సరాలు, గవర్నమెంట్ టీచర్ అనే అతను జన గణన లో భాగంగా ఆదిభట్ల సర్కిల్ -15 లోని కమ్మగూడా లోని హనుమాన్ నగర్ కాలనీ లో ఉదయం 7:30 గంటల సమయంలో జన గణన కోసం వెళ్లగా అట్టి ఇంటి యజమాని తన పై దాడి చేసి బూతు మాటలు తిట్టి విధులకు ఆటంక పరిచినారు అని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ ఇంటి యజమా ని ప్రస్తుతం పరారీలో ఉన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు సమిష్టికి కృషి అవసరం: అదనపు కలెక్టర్ చంద్రయ్య



**మంచిర్యాల, మే 26 (క్రైమ్ మిర్రర్)** విద్యార్థులు, యువతపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సూచించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో డీసీపీ భాస్కర్‌తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణపై త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాన్ని నిరోధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, అవగాహన శిబిరాల ద్వారా విద్యార్థులు, యువతలో చైతన్యం కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసి బాధితులకు సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయి సాగు, అక్రమ రవాణా, లైసెన్స్ లేని మద్యం, సిగరెట్ల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే డయల్-100కు తెలియజేయాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో శాశ్వత చెక్‌పోస్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్, విద్య,సంక్షేమ,వైద్య, ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


## గుడిబండ గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**గ్రామ సర్పంచ్ మందులు నాగయ్య**



**కోదాడ మే 26 (క్రైమ్ మిర్రర్)** కోదాడ : మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య అధ్యక్షతన బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టడం, బాలికల భవిష్యత్తును రక్షించడం మరియు వారి విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ గ్రామంలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలు జరగకుండా అధికారులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. ప్రతి ఆడపిల్ల తన చదువును పూర్తిచేసుకుని స్వయం స్థిరత సాధించే వరకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అలాగే గ్రామంలోని యువతులు మరియు 18 సంవత్సరాల లోపు బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా బాల్య వివాహాలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తే వెంటనే గ్రామ పంచాయతీకి లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంగన్వాడీ సూపర్వైజర్ సంధ్య మేడం పాల్గొని బాలికల హక్కులు, విద్య ప్రాముఖ్యత మరియు బాల్య వివాహాల నిరోధక చట్టాలపై వివరించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, 18 సంవత్సరాల విద్యార్థినులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాలమూరు ప్రాజెక్టులపై పదేళ్ల బీఆర్ఎస్ వంచన, రెండేళ్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** ఉమ్మడి పాలమూరు జిల్లాను కరువు రహిత జిల్లాగా మారుస్తామంటూ కాలయాపన చేస్తూ, ప్రాజెక్టుల పేరుతో రాజకీయ లబ్ధి పొందుతున్న గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిపై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నెల 30, 31 తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టబోయే పాలమూరు ప్రాజెక్టుల సందర్శన కేవలం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తప్ప, జిల్లాపై ఉన్న ప్రేమతో కాదని స్పష్టమవుతోంది. ?గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉండి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రీ-డిజైనింగ్ పేరుతో తొక్కిపెట్టింది మహా వంచన చేసింది. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలను పెంచారే తప్ప, క్షేత్రస్థాయిలో పనులను పూర్తి చేయలేదు. ఆర్డీఎస్ వంటి కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి ఉమ్మడి జిల్లా రైతాంగాన్ని నిలువునా ముంచారు. ?కమీషన్ల కక్కుర్తి పడి కరవు జిల్లాకు తీవ్ర అన్యాయం చేసారు. పాలమూరు గుండె నిండా నీళ్లు నింపుతామని చెప్పి, పదేళ్ల పాటు ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని వలసల జిల్లాగానే మిగిల్చింది గత ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా గానీ, కేంద్రం నుండి పర్యావరణ, అటవీ అనుమతులు గానీ సాధించడంలో పూర్తిగా విఫలమైంది. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించలేదు. భూసేకరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం ఊసే లేదు. ప్రాజెక్టుల సమగ్ర నివేదికల రూపకల్పనలో, సాంకేతిక లోపాలను సవరించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, శ్రీహరి ఇప్పటివరకు కేవలం కాగితాల మీద, ఏసీ రూముల్లో సమీక్షలు నిర్వహించారే తప్ప, క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ?అధికారంలోకి వస్తే శరవేగంగా పనులు పూర్తి చేస్తామని నిరుద్యోగులను, రైతులను నమ్మించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలను ముందు పంపి హడావుడి చేయడం హాస్యాస్పదం. ఇప్పటికైనా ఈ రాజకీయ డ్రామాలను పక్కనబెట్టి... తక్షణమే పాలమూరు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి, భూసేకరణ పూర్తి చేయాలి, మరియు పెండింగ్ అనుమతులను సాధించాలి. లేనిపక్షంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు, రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని పాండురంగా రెడ్డి హెచ్చరించారు.

# పాత నేరస్తులు, గంజాయి కేసుల్లో నిందితులు, సస్పెక్ట్ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్





- గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకోండి.
- ప్రతిఒక్కరు సత్ప్రవతనతో ఉండాలి.
- పోలీసు దర్యాప్తులో నాణ్యత, సాంకేతిక కోణం పెరిగింది.
- నేరాలకు పాల్పడితే త్వరతగతిన కఠిన శిక్షలు పడుతున్నాయి.
- మంచి ప్రవర్తన కలిగి ఉన్నవారి షీట్స్ ఎత్తివేయడానికి పరిశీలిస్తాం.

.. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**కోదాడ మే 26 ( క్రైమ్ మిర్రర్ )** కోదాడ పట్టణంలోని కాశీనాదం ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. క్షణికావేశంలో నేరాలకు, దాడులకు పాల్పడితే భవిష్యత్తులో తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నేరాలకు పాల్పడటం వల్ల వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా కుటుంబ ప్రతిష్ఠ కూడా దెబ్బతింటుందని తెలిపారు. ప్రస్తుతం పోలీసు దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యత, వేగం గణనీయంగా పెరిగాయని, నేరాలకు పాల్పడిన వారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా పోలీస్ శాఖ పనిచేస్తోందని చెప్పారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడమే కాకుండా, అవసరమైతే జిల్లా బహిష్కరణ చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. మంచి ప్రవర్తనతో సమాజంలో గౌరవంగా జీవించే వారికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సహకరిస్తుందని, సత్ప్రవర్తన కనబరిచే షీటర్లపై ఉన్న షీట్లను భవిష్యత్తులో ఎత్తివేయడాన్ని పరిశీలిస్తామని తెలిపారు. గ్రామాలు, కాలనీలలో జరుగుతున్న అసాంఘిక చర్యలు, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మేళ్లచెరువు, గరిడేపల్లి మండలాల్లో జరిగిన హత్య కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్షలు పడిన విషయాన్ని గుర్తుచేస్తూ, నేరం చేసినవారు ఎప్పటికైనా చట్టం ముందు శిక్ష అనుభవించాల్సిందేనని పేర్కొన్నారు. కోదాడ రూరల్ పరిధిలోని గణపవరం గ్రామంలో జరిగిన యువకుడి హత్య కేసును సాంకేతిక ఆధారాలతో ఛేదించి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

**బక్రీద్ పండుగ మత సామరస్యానికి ప్రతీక**

బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు జిల్లా ఎస్పీ నరసింహ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ త్యాగానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని కోరారు. అక్రమంగా పశువులను రవాణా చేయడం, హింసకు గురి చేయడం వంటి చర్యలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, కోదాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, ఎస్ఐలు పరమేష్, అజయ్ కుమార్, నవీన్ కుమార్, సుదీర్ కుమార్, హనుమా, సతీష్ రెడ్డి, కోటేష్, అజయ్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ మద్దతుతో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో...

**"సామాజిక న్యాయం - రాజ్యాధికారం" కై భారీ బహిరంగ సభకు మద్దతు తెలుపుతూ....పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక.. ఎవరి కులం ఎంతో..! వారికంత వాటా..! ? జిల్లా నాయకులు ఆలూరి బీమన్న**

**జూన్ 14న జరిగే బహిరంగ సభను విజయవంతం చేద్దాం ?**

**జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న**



**మహబూబ్నగర్, మే 26(క్రైమ్ మిర్రర్):ం** వేల సంవత్సరాల నుండి అగ్రవర్ణ భూస్వామ్య వ్యవస్థ కింద 92 శాతం బీసీ ఎస్సీ ఎస్టీలు తరతరాలుగా దోపిడికి గురై బానిసలుగా నలిగిపోయి,కటిక బీదరికంలో అణచివేతకు గురై సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనకబడిపోయాం ఇప్పటికైనా పూలే, అంబేద్కర్,కాన్షీరాం ఆశయాలతో ముందుకు సాగాలనే దృఢ నిశ్చయంతో డాక్టర్ విశారదన్ మహారాజ్, మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని గౌర్నమెంట్ బాయ్స్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో 14 జూన్ 2026 సాయంత్రం 4 గం.లకు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సంపూర్ణ మద్దతు తెలుపుతూ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.రాజు , జిల్లా యూత్ అధ్యక్షులు బుద్ధారం శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ సతీష్,జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్, జిల్లా నాయకులు ఆలూరి బీమన్న, నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మడివాల కృష్ణ,పట్టణ అధ్యక్షులు ఎస్ నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి మైబు,కె. యాదయ్య,సిహెచ్ ఆంజనేయులు,చెన్నంగారి విజయ్ తదితరులు ఉన్నారు.

# అయోధ్యలో పద్మశాలి సత్రభవన నిర్మాణానికి లక్షయాభైవేల విరాళం అందచేసిన యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు

**ఆత్మకూరు(ఎం),మే26/ క్రైమ్ మిర్రర్:** ప్రముఖ పుణ్యక్షేత్రం అయోధ్యలో పద్మశాలి సత్ర భవన నిర్మాణానికి ,50,000/- రూపాయలు విరాళం అందజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లుకి ఆత్మకూరు(ఎం)శివ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు,ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ , కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. చిక్క వెంకటేశ్వర్లు స్ఫూర్తితో ప్రతి పద్మశాలి సోదరులు తమ తోచినంత విరాళాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు . సాక్షాత్తు శ్రీరామచంద్ర మూర్తి కొలువైన పరమ పవిత్రమైన అయోధ్యలో పద్మశాలి సత్ర నిర్మాణానికి భూమి 2 .05 ఎకరాలు కొనుగోలు చేసిన విషయం పద్మశాలి కుల బంధువులకు తెలిసిన విషయమే అని కావున మన వంతు సహాయం చేద్దాం సీతారామచంద్ర స్వామి వారి కృపకి పాత్రులం అయిదామని కోరారు .





## కళ్ళకు గంతలతో వివోఏ ల వినూత్న నిరసన

### తొమ్మిదవ రోజుకు చేరుకున్న వివోఏ ల దీక్ష

**ఆత్మకూరు(ఎం),మే26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం వివోలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రధాన డిమాండ్ తో కొనసాగుతున్న వివోఏ ల సమ్మె 9 రోజుకు చేరుకుంది. మండల సమాఖ్య కార్యాలయం ఎదుట మంగళవారం 9 వ రోజు దీక్షలో వివోఏలు కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన దీక్షకు కూర్చున్నారు. ప్రభుత్వం,అధికారులు తక్షణమే మా న్యాయమైన డిమాండ్స్ ను అమలు చేయాలని వివోఏ లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనం ఇరవై వేలు చేయాలని అర్హత గల వారికి సీసీ లుగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ఈ దీక్షల్లో వివోఏ జేఏసి జిల్లా అధ్యక్షురాలు ఎం శిరీష, నాయకులు తవిటి స్వప్న,నాగభూషణం, తుమ్మల సరిత, పులుసాని సునీతా, ఉప్పల విజయ,నామాల రాజు, నాగరాణి,వేముల నర్సింహ్మా, వేములకొండ శ్రీనివాస్,కాసాని ధనమ్మ,పోలేపాక భాగ్యమ్మ, బూడిద సుచరిత,మద్రిపల్లి ప్రమీల,గొర్రెంకాల నిర్మల, పాశం శ్యామల,కే మౌనిక,పి వనిత, ఎం విజయలక్ష్మి, యాస మహేశ్వరి లు,తదితరులు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో వర్కింగ్ ఉమెన్ హాస్టల్, సఖి కేంద్రని ప్రారంభించిన మంత్రి సీతక్క, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బంద్రు శోభారాణి భాస్కర్



**ఆత్మకూరు(ఎం),మే26/క్రైమ్ మిర్రర్:** మహిళా వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్-12లో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ "సఖి నివాస్", వన్ స్టాప్ సెంటర్ "సఖి కేంద్రం"ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బంద్రు శోభారాణి భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, చైల్డ్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,చైల్డ్స్ రైట్స్ కమిషన్ సభ్యులు బండి అపర్ణ, మరిపల్లి చందన, సరిత, ప్రేమ్ లత అగర్వాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాక నిర్మాణం

### నిర్మాణం చేసుకున్న లబ్ధిదారునికి చెక్కు అందజేసిన సర్పంచ్ సోమిరెడ్డి

**ఆత్మకూర్(ఎం),మే 26/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాక నిర్మాణం చేసుకున్న జిల్లాల నర్సిరెడ్డికి 69,971 వేల రూపాయల చెక్కును అందజేసిన గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికీ ప్రభుత్వ సంక్షేమ పథకలు వస్తాయి ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి,వార్డు మెంబర్లు మెట్టు జితేందర్ రెడ్డి, కావటీ మల్లేష్, దుర్గం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆత్మకూరు(ఎం),మే క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య-బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనీత దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో ప్రసిద్ధి చెందిన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్నగా ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దర్శనం చేసుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆలయ అర్చకులు



వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను బీర్ల అయిలయ్యకి అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మరియు అర్చకులు సింహాచలం దేవస్థానం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వారికి వివరించారు. స్వామివారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,సుఖశాంతులు కలగాలని బీర్ల అయిలయ్య – అనిత దంపతులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన ద్వారా మరింత సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉంటామని బీర్ల అయిలయ్య తెలిపారు.

# చెరువుల అభివృద్ధి పేరుతో జరిగిన అవినీతిపై విచారణకు సిద్ధమా

**జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే బిఆర్ఎస్ నాయకుల నాటకాలు : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువుల అభివృద్ధి పేరుతో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోట్ల నిధులను తప్పుదారి పట్టించారని, చెరువుల అభివృద్ధి పేరుతో జరిగిన అవినీతిపై బహిరంగ విచారణకు సిద్ధమా అని బిఆర్ఎస్ నాయకులకు డిమాండ్ చేసిన ఎఐసిసి విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. బడంగ్పేట్ చెరువుల సుందరీకరణ పనులు ఆగిపోయి రెండేళ్లు అవుతున్న, హఠాత్తుగా లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీరును కాంగ్రెస్ నాయకులు తప్పు పట్టారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోచమ్మ కుంట, కోమటికుంట చెరువులను బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021లో కోమటికుంట, పోచమ్మ కుంట చెరువుల సుందరీకరణ కోసం నాలుగు కోట్లు మంజూరు అయితే నాడు మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి రెండున్నర ఏళ్లలో ఎందుకు పూర్తి చేయలేకపోయారని, ఈ విషయం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. పోచమ్మ కుంట మొత్తం మురుగునీటితోపాటు పిచ్చి మొక్కలు, ఆముదం మొక్కలు ఎపుగా పెరిగిన వాటిని తొలగించే పనులు చేపట్టక లైట్లను ప్రారంభం చేయడాన్ని తప్పు



పట్టారు. పూర్తిస్థాయి వాకింగ్ ట్రాకింగ్ లేనేలేదు కానీ నాలుగు కోట్ల నిధులను తప్పుదారి పట్టించారని ధ్వజమెత్తారు. అనుచరుల లాభం కోసమే పని చేశారని ప్రశ్నిస్తూ, జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని లైటింగ్ డ్రామాలు ఆడారని బిఆర్ఎస్ నాయకులను నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ కార్పొరేటర్ల చేతకానితనం వల్లనే అభివృద్ధి ఆగిందని, సుందరీకరణ పేరుతో అవినీతి జరుగుతుందని నాడు ప్రభుత్వానికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన బుట్ట దాఖలు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కెల్లార్ దృష్టికి చెరువుల దుస్థితి తీసుకువెళ్లి 70 లక్షలు మంజూరు చేయించి ఆగిన పనులు మొదలుపెట్టామన్నారు. సబితా రెడ్డి ద్వంద్వ వైఖరిని మానుకోవాలని, ప్రజలను కాలనీలను మోసం చేయడాని చాలించాలని పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# పేద కుటుంబానికి కొండంత అండగా పోస్టల్ బీమా: రూ. 559 ప్రీమియంతో రూ. 10 లక్షల క్లెయిమ్ అందజేత

**– తపాలా శాఖ, స్టార్ హెల్త్ చొరవ: కాటేదాన్ నివాసి దివంగత బోయిని మొగులన్న కుటుంబానికి రూ. 10 లక్షల ప్రమాద బీమా క్లెయిమ్ పరిష్కారం**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** సాధారణ కూలీ కుటుంబానికి తపాలా శాఖ అందించిన బీమా పథకం కొండంత అండగా నిలిచింది. కేవలం రూ. 559 స్వల్ప ప్రీమియంతో తీసుకున్న ప్రమాద బీమా పాలసీ ద్వారా, ఒక బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల క్లెయిమ్ మొత్తం అందింది. తపాలా శాఖ, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ), మరియు స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త సహకారంతో ఈ క్లెయిమ్ పరిష్కార ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ ప్రాంత నివాసి, దివంగత బోయిని మొగులన్న కూలీ వృత్తి చేస్తూ జీవనం సాగించేవారు. ఆయన తపాలా శాఖకు చెందిన రూ. 559 ప్రమాద బీమా పథకంలో చేరారు. దుర దృష్టవశాత్తు, వనపర్తి జిల్లా కాతేపల్లి గ్రామంలో ఒక బావిలో ప్రమాదవశాత్తు పడి ఆయన మరణించారు.



కుటుంబ యజమానిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు తపాలా శాఖ, ఐపీపీబీ మరియు స్టార్ హెల్త్ బృందాలు తక్షణమే స్పందించి. అధికారులు సమన్వయంతో క్లెయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, రూ. 10,00,000 బీమా మొత్తాన్ని మృతుని భార్య, నామినీ అయిన బోయిని పద్మకు అందజేశారు. సామాన్య, పేద పౌరులకు సైతం సులభంగా, సరసమైన ధరల్లోనే బీమా పథకాలను అందిస్తూ, విపత్కర పరిస్థితుల్లో వారికి ఆర్థిక భద్రత కల్పించడమే తమ ప్రధాన నిబద్ధత అని తపాలా శాఖ మరియు ఐపీపీబీ అధికారులు ఈ సందర్భంగా పునరు ద్ఘాటించారు. ఈ క్లెయిమ్ బదిలీ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ కె.ఈ. జోయెల్, ఐపీపీబీ సీనియర్ మేనేజర్ సీహెచ్ శోభ, ఐపీపీబీ ఎగ్జిక్యూటివ్ ఉజ్మా ఖానం, స్టార్ హెల్త్ క్లస్టర్ మేనేజర్ జె. పవన్ కుమార్, ఓపి వెంకట్ రెడ్డి, కాటేదాన్ ఎస్పీఎం ఆర్. ప్రసాద్, పోస్ట్ మెన్ టి. శివ కుమార్, మరియు ఆర్. శివ, ప్రత్యూష, మహమ్మద్ జియావుల్ హక్, జాబిలి తదితరులు పాల్గొన్నారు.



# మృతుడు ఎరుకల బుచ్చయ్య గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందచేసిన భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, బచ్చు రాధకిషన్ గుప్తా**

**ఆత్మకూరు(ఎం),మే26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో మంగళవారం రోజు అనారోగ్యంతో మృతి చెందిన ఎరుకల బుచ్చయ్య కుటుంబాన్ని పరామర్శిస్తూ వారి కుటుంబానికి మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య మరియు బిఆర్ఎస్ మండల నాయకులు బచ్చు రాధా కిషన్ గుప్తా(5000о5000=10000) పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డశీ ముత్తమ్మ,ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్,జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్,వార్డ్ మెంబర్లు కోరకొప్పుల మహేష్,వడ్లకొండ ధనలక్ష్మి,నరసింహ,మాజీ సర్పంచ్ ఉప్పల నరసింహ, నాయకులు మోతే యాదగిరి రెడ్డి,దొంతర బోయిన వెంకటయ్య,సుదగాని మల్లేష్ గౌడ్,బూరుగు భాష గౌడ్, నార్కట్పల్లి మచ్చగిరి,ఉప్పల నవీన్,ఎరుకల సోమయ్య, ఎరుకల రవి,ఎరుకల పాపయ్య, తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఎరుకల బాల నరసయ్య,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిన మత్యగిరి,ఎరుకల లక్ష్మీనరసు, ఎరుకల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డి ఎం హెచ్ ఓ స్వర్ణ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలోని ఓపి సేవలు, వార్డులు, ల్యాబ్, ఫార్మసీ, మందుల నిల్వలు, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, రోగుల కేస్ షీట్లు తనిఖీ చేసి, వైద్యులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై డిఎంహెచ్వో అసంతృప్తివ్యక్తం చేస్తూ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నానని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద రోగికి నాణ్యమైన వైద్యం అందించాలి. సమయపాలన పాటించాలి. డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి. మందుల కొరత లేకుండా చూసుకోవాలి. ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలి” అని సిబ్బందికి సూచించారు. గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు, పీహెచ్సీలో కుక్క కాటు, పాము, కోతి కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. టీకా కార్యక్రమాలు, సీజనల్ వ్యాధుల నివారణ, ప్రభుత్వ ఆదేశానుసారం వడదెబ్బ కు సంబంధించి కేసుల వివరాలపై ఆరా తీశారు. ఎవరైనా మృతి చెందితే చర్యలపై డా. స్వర్ణకుమారి ప్రత్యేకంగా సమీక్షించారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి.గట్టి ఇప్పలపల్లి. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్, సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.